క్లుప్తంగా

'కె.కె.రాజుకు అండగా ఉంటాం'



ప్రజలకు అభివాదం చేస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే కె.కె.రాజును బుధవారం స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, పలు సంఘాల నా యకులు స్వచ్ఛందంగా కలిశారు. ఆయనకు అండగా ఉంటామని వారంతా హామీ ఇచ్చి పుష్పగుచ్ఛాలు అందించారు. మరికొంత మంది అప్యాయంగా పలకరించారు. ప్రజలందరికీ కె.కె.రాజు అభివాదం చేసి, రుణపడి ఉంటానన్నారు.

శోభన్‌బాబుకు సేవా నివాళి



శోభన్‌బాబు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

కంచరపాలెం: సిటీవైడ్ శోభన్‌బాబు కంచరపాలెం ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం రామ్మూర్తిపంతులుపేట మహాత్మా గాంధీ గ్రంథాలయం వద్ద నటభూషణ్ శోభన్‌బాబు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శోభన్‌బాబు విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. సంఘసేవకు మారుపేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తిగా శోభన్‌బాబు కీర్తిని ఆర్జించారని కొనియాడారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం 2 వేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కొణతాల వెంకటరావు, వెంకటేశ్వరరావు, విజయకుమార్, ఎం.సూర్యనారాయణ, జి.ఫణిభూషణరావు, పి.పైడిరాజు, డి.వి.రావు, టి.ఎస్.బాబు, పి.మురళీరాజు, పి.దేవకి, కె.సూర్యరత్నం, కొణతాల సతీష్, మళ్ల నాగేంద్ర, ఆళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఉపశమనం



లలితానగర్‌లో కురుస్తున్న వర్షం

సీతంపేట: గత ఇరవై రోజులుగా రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు బుధవారం కురిసిన వర్షం ఆహ్లాదాన్నిచ్చింది. ద్రోణి ప్రభావంతో ఉదయం నుంచి మేఘావృతమైన ఆకాశం చల్లటి వాతావరణంతో నగర ప్రజలకు ఉపశమనం కలిగించింది. ఉదయం నుంచి చిరుజల్లులు, ఒక మోస్తరు వర్షంతో సేదతీరారు. చాన్నాళ్లకు వర్షం పలకరించిందని, అదీ వేసవి ప్రారంభంలో కురవడం బాగుందని సంబరపడుతున్నారు. రోజంతా వర్షం కొనసాగడంతో జనజీవనం చాలా వరకు ఇంటికే పరిమితమైంది. ముఖ్యంగా స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, కళాశాల విద్యార్థులు వర్షంతో ఇబ్బంది పడ్డారు. అత్యవసర పనులపై బయటకు వచ్చిన వారు గొడుగులు, రెయిన్‌కోట్లు ధరించి పనులు చక్కబెట్టుకున్నారు.

నూకాంబిక ఆలయంలో అన్నసమారాధన



అన్నప్రసాదం వడ్డిస్తున్న కె.కె.రాజు

మద్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు శ్రీరామ్‌నగర్‌లోని శ్రీ వేపచెట్టు నూకాంబిక అమ్మవారి ఆలయ నాలుగో వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కార్పొరేటర్ బర్కత్ అలీతో కలిసి ఆయన భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. అమర్‌రెడ్డి, షేక్ బాబ్జి, నబి, హనుమంతు, అన్వర్, వలీ, భాస్కర్, సంపత్, భాను, జయ, రామలక్ష్మి, సుజాత, శ్రీదేవి, చిన్ని, గిరీష్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పర్యవేక్షణ

- 'ఉత్తర' ఎన్నికల అధికారి, ముగ్గురు ఏఆర్‌వోల నియామకం
- మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక టీంలు కూడా..

సీతమ్మధార: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాజకీయ పార్టీల ప్రచారంతోపాటు పార్టీల ఖర్చులు, నగదు, మద్యం పంపిణీ కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను ఎన్నికల కమిషన్ నియమించింది. ఉత్తర నియోజకవర్గ ఎన్నికల అధికారిగా డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల నియామకమయ్యారు. ఆమె పర్యవేక్షణలో ముగ్గురు సహాయ ఎన్నికల అధికారుల(ఏఆర్‌వో)తోపాటు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, ఇతర అధికారులను నియమించారు. వీరంతా ఉత్తర నియోజకవర్గ పరిధిలో ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహిస్తారు. ఎన్నికలు, పార్టీల కార్యకలాపాలను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తారు.

ఉత్తర ఎన్నికల అధికారిగా అఖిల

ఉత్తర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డి.అఖిల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలు చూస్తారు. రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి నగదు, మద్యం ఇతర పంపిణీ కార్యక్రమాలు చేపడితే ఆమె నంబర్ 94411 40194కు ఫిర్యాదు చేయవచ్చు.

సహాయ ఎన్నికల అధికారులు

- జి.శ్రీరాంమూర్తి, సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ : 98499 03824
- ఎస్.శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ(జీవీఎంసీ) : 99123 49387



ఉత్తర నియోజకవర్గ ఎన్నికల అధికారి అఖిల

- పద్మజ, జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్

మోడల్ కోడ్ ఆఫ్ కంట్రోలర్

జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ ఎస్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ద్వారకా పోలీస్ స్టేషన్ ఏఎస్‌ఐ ఎస్.గంగాధర్‌రెడ్డి, వీడియోగ్రాఫర్ చోటు విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 99123 49437

ఫ్లయింగ్ స్క్వాడ్ – 1

అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్(సర్కిల్–3) పి.వి.టి.లోవకుమార్ పర్యవేక్షణలో ద్వారకా పోలీస్ స్టేషన్ ఉమెన్ ఏఎస్‌ఐ కె.సీతామహాలక్ష్మి, వీడియోగ్రాఫర్ టి.కృష్ణ విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 94925 55007

ఫ్లయింగ్ స్క్వాడ్ – 2

జీవీఎంసీ ఏవో ఎ.అప్పలనాయుడు పర్యవేక్షణలో ఫోర్త్‌టౌన్ ఏఎస్‌ఐ టి.శివకృష్ణ, వీడియోగ్రాఫర్ జయకృష్ణ విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 81215 53524

ఫ్లయింగ్ స్క్వాడ్ – 3

ఆర్ అండ్ బీ ఎస్‌ఈ మరడ శ్రీనివాస్ పర్యవేక్షణలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్.రామారావు, వీడియోగ్రాఫర్ షణ్ముక విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 98856 26134

స్టాటిక్ సేవలర్ టీం – 1

జీవీఎంసీ జోన్–3 రెవెన్యూ ఆఫీసర్ కె.పైడిరాజ్ పర్యవేక్షణలో ద్వారకా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జె.సురేష్‌కుమార్, వీడియోగ్రాఫర్ టి.కృష్ణారావు విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 83747 83932

స్టాటిక్ సేవలర్ టీం – 2

అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.చిరంజీవి పర్యవేక్షణలో ఫోర్త్‌టౌన్ ఏఎస్‌ఐ అమర్ శేఖర్, వీడియోగ్రాఫర్ శేషగిరిరావు విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 77299 95964

స్టాటిక్ సేవలర్ టీం – 3

అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.పద్మవతి పర్యవేక్షణలో ఫోర్త్‌టౌన్ హెడ్‌కానిస్టేబుల్ కె.ఈశ్వరరావు, వీడియోగ్రాఫర్ కె.సాయికుమార్ విధులు నిర్వహిస్తారు.
అధికారి ఫోన్ నంబర్: 77299 95963

మీడియా ప్రతినిధి

ఎన్నికల మీడియా ప్రతినిధిగా రేవతి ఆశాజ్యోతి, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.
సెల్: 94947 78347.

- ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా కోరాడ రామలక్ష్మి, సెల్: 90109 89809.

కాల్ సెంటర్

సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలకు సంబంధించి 0891–2552630 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చు.

అభివృద్ధికి మద్దతివ్వండి



వైశాఖీ పార్కులో వాకర్స్‌తో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

- వాకర్స్‌ను కోరిన వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

మద్రిపాలెం: అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తమకు మద్దతిచ్చి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కోరారు. బుధవారం ఉదయం 50వ వార్డు మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్కును కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి ఆయన సందర్శించారు. పార్కుకు వచ్చిన వాకర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధిని ఆదరించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వాకర్స్ అందరూ మద్దతిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు భరణికాన రామారావు ఇంట్లో అల్పాహారం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, పప్పల సునీత, పైడి కృష్ణారావు మాస్టరు, బగాతి విజయ్, అమర్‌రెడ్డి, రాజాన గంగరాజు, ఎం.సునీల్, అంబటి శైలేష్, వెంకటేష్, సంతోష్, రాజేష్, ప్రసూనారెడ్డి, ఏపీఎస్ రాజు, రఘు, రత్నం, దమయంతి, ధర్మవతి తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాషాభివృద్ధిపై కమిటీ సమావేశం



విశాఖ వాణి మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్, అధికారులు

తాటిచెట్లపాలెం: దొండపర్తిలోని డీఆర్‌ఎం కార్యాలయంలో బుధవారం డివిజనల్ అఫీషియల్ లాంగ్వేజ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులతో గత త్రైమాసిక ఫలితాలు, 2024–25 సంవత్సర ప్రణాళికలు, రాబోయే రోజుల్లో హిందీ భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, శిక్షణ కోసం నమోదు వంటి విషయాల గురించి చర్చించారు. వాల్తేర్ డివిజన్ ప్రచురించిన విశాఖ వాణి మ్యాగజైన్‌ను డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ ఆవిష్కరించారు. హిందీ భాష ప్రాముఖ్యాన్ని అన్ని విభాగాల్లో తెలియజేసి, మరింత ఎక్కువ మంది వినియోగించేలా చేయాలని ఆయన సూచించారు. విశాఖ వాణి మ్యాగజైన్‌లో పలు శీర్షికలు రాసిన అధికారులను డీఆర్‌ఎం అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఏడీఆర్‌ఎం(ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, వాల్తేర్ డివిజన్ రాజభాషా అధికారి వీరేంద్ర కాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

24న శ్రీచక్ర నవావర్ణార్చన

సీతంపేట: లలితానగర్ శ్రీలలితా పీఠంలో పౌర్ణమి సందర్భంగా ఈ నెల 24వ తేదీ ఆదివారం రాత్రి అమ్మవారి సన్నిధిలో శ్రీచక్ర నవావరణ అర్చన జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. 25న సోమవారం ఉదయం 9.30 గంటలకు రాజశ్యామల హోమం, 28న స్వాతి నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం 6 గంటలకు లక్ష్మీనరసింహస్వామికి విశేష అభిషేకం, సాయంత్రం 5 గంటలకు విజయ గణపతికి విశేష అభిషేకం, గణపతి హోమం జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన దలచిన భక్తులు పీఠం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ప్రజలతో మమేకం కావాలి

కంచరపాలెం: నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకుని వారితో మమేకం కావాలని వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 47వ వార్డు కప్పరాడ, 54వ వార్డు 104 ఏరియా ప్రాంతాల్లో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు కె.కామేశ్వరి, సిహెచ్.రజిని ఆధ్వర్యంలో బుధవారం పార్టీ వార్డు ఎన్నికల కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రజలను, కార్యకర్తలను నాయకులు సమన్వయ పరుస్తూ సమష్టి కృషితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రమణి, కాయిత రత్నాకర్, అమర్‌రెడ్డి, అప్పారావు, చిరంజీవి, సుకుమార్, విజయ్, కృప, రాఘవులు, లక్ష్మణ్, సాయి, పవన్, మురళీ, ప్రశాంతి, అనసూయ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.



కప్పరాడలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కె.కె.రాజు

కొండవాలులో కమ్యూనిటీ హాల్ ప్రారంభం



సంఘ సభ్యులతో కె.కె.రాజు

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు జవహర్‌లాల్‌నగర్ కొండవాలు ప్రాంతంలో జవహర్‌లాల్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను బుధవారం సంఘ సభ్యులు, మహిళలతో కలిసి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని సంఘ సభ్యులను కె.కె.రాజు కోరారు. కార్యక్రమంలో కర్రి రామారెడ్డి, అప్పారావు, శైలేష్, గంగరాజు, శ్రీను, భరత్, చందుకు, పద్మ, కామేశ్వరి, పావని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి రక్షణలో సాహిత్యం కీలకం



మాట్లాడుతున్న సాహితీవేత్త డాక్టర్ విజయ్‌గోపాల్

సీతంపేట: ఒక దేశం, జాతి, సమాజం బతకాలంటే ఆ దేశపు సంస్కృతి బతికుండాలని సాహితీవేత్త డాక్టర్ విజయ్‌గోపాల్ అన్నారు. సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో 'సంస్కృతి రక్షణలో సాహిత్యం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు సమాజపు సంస్కృతిని బతికించే ప్రయత్నాలు చేయాలన్నారు. వసుదైక కుటుంబం అనే విశాలమైన దృక్పథం కలిగిన భారతీయ సంస్కృతి ప్రపంచానికే దారి చూపగలదన్నారు. మన మహాకావ్యాలు, పురాణాలు, ఉపనిషత్తులన్నీ మనిషి ఎలా జీవించాలి, ఎలా ప్రపంచాన్ని పరిరక్షించాలి అనే విలువలతో కూడి ఉన్నాయని తెలిపారు. సహృదయ సాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణలో సాహిత్యం కీలక పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.జి.వేణు, ఎస్.విజయ్‌కుమార్, రచయితలు చిన సూర్యనారాయణ, కొత్తూరి రమణ, కె.వి.ఎస్.మూర్తి, పరవస్తు ఫణిశయనసూరి, పి.కె.విజయలక్ష్మి, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.

పోషకాహారం ఆరోగ్యకరం

సీతంపేట: గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ జయదేవి అన్నారు. జీవీఎంసీ 44వ వార్డు ఎంటీసీ పాలెం–2 అంగనవాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా బుధవారం పోషణ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాలను అరికట్టడానికి ఆరోగ్యకరమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా వెయ్యి రోజుల పోషణ గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. శిశువులకు ఏడు నెలల వయసు వచ్చే సరికి అన్నప్రాసన చేసి ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శారదాదేవి, ఏసీడీపీవో శ్రీలత, ఫుడ్ సేఫ్టీ సెక్యూరిటీ ఆఫీసర్ మాడిశెట్టి దుర్గాదేవి, సూపర్‌వైజర్లు జ్యోతి, కుమారి, అంగన్‌వాడీ టీచర్లు నబీనా హీరా, లక్ష్మి, లక్ష్మణకుమారి పాల్గొన్నారు.



పోషణ వేడుకల్లో పాల్గొన్న ఐసీడీఎస్ పీడీ డాక్టర్ జయదేవి

క్షయ వ్యాధిపై అవగాహన

కంచరపాలెం: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం 54వ వార్డు ఐటీఐ కూడలి భవాని గార్డెన్స్‌లోని వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'క్షయ వ్యాధిని మనం అంతమొందించగలం' అనే నినాదంతో ర్యాలీలు చేశారు. డాక్టర్ ఎ.ఎల్.శాంతి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. టీబీ వ్యాధిని ప్రజలు నిర్లక్ష్యం చేయరాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీయ క్షయవ్యాధి నిర్మూలనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఐటీఐ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.రమణ, హెల్త్ సూపర్‌వైజర్ ఐసక్, ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ జైపాల్, ల్యాబ్ సూపర్‌వైజర్ వేములయ్య, హెల్త్ విజిటర్ ఆర్.మణి, టీబీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శాంతి

ఘనంగా ఉడుపు రాట ఉత్సవం



ఉడుపు రాట వేస్తున్న భక్తులు

మురళీనగర్: జీవీఎంసీ 49వ వార్డు బర్మాక్యాంపులో వెలసిన నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాల్లో భాగంగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉడుపు రాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.10 గంటలకు భక్తులు ఉడుపు రాట వేసి ప్రత్యేక పూజలు చేశారు. జైభారత్‌నగర్ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు బొగ్గు శ్రీను, స్థానిక గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నెల 30న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఏప్రిల్ 8తో ముగుస్తాయి. ఈ నెల 25న పాల్గుణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఉదయం 6 గంటలకు అమ్మవారికి క్షీర, పంచామృతాభిషేకాలు నిర్వహిస్తారు. 30న జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 8న సాయంత్రం 5.30 గంటలకు అగ్నిగుండం ప్రవేశం ఉంటుంది. ఏప్రిల్ 9న ఉగాది పర్వదిన వేడుకలు నిర్వహిస్తారు.

వానప్రస్థ వృద్ధాశ్రమానికి వితరణ



వానప్రస్థ వృద్ధాశ్రమంలో వనితా వాకర్స్ క్లబ్ సభ్యులు

మురళీనగర్: మురళీనగర్ వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టాభిరెడ్డితోటలోని వానప్రస్థ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు పొందూరు ప్రభావతి నేతృత్వంలో ఆమె కుమార్తె రాధిక అందించిన రూ.10,000 విరాళంతో వృద్ధుల కోసం రెండు రైస్ బ్యాగులు, రొట్టెలు, యాపిల్, కమలా పండ్లు, అరటి పండ్లు అందించారు. వృద్ధులకు అవసరాలను తీర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రభావతి తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ డిస్ట్రిక్ట్–101 గవర్నర్ టి.రంగారావు, వాకర్స్ అప్పారావు, కనకారావు, వనితా వాకర్స్ క్లబ్ కార్యదర్శి ఎం.జయ, జాలీవాకర్ ఎం.ప్రమీలారావు, సంయుక్త కార్యదర్శి ఎస్.రత్నకుమారి, జి.శిరీష లత, సంయుక్త కోశాధికారి కె.భానుమతి, కె.బిందురాణి, ఎం.సరిత, పి.సుభద్ర పాల్గొన్నారు.

విజయవంతంగా ఆరోగ్య సురక్ష శిబిరాలు

10 ప్రాంతాల్లో 2,899 మందికి వైద్య సేవలు

మహారాణిపేట: ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా బుధవారం తోటవీధి (భీమిలి), పెందుర్తి, గ్రామికనగర్, నక్కవానిపాలెం, లంకెలపాలెం, రైల్వే న్యూకాలనీ, శివనగర్, దొండపర్తి, పాత రేసవానిపాలెం(స్వర్ణభారతి), తోటగరువు, బక్కన్నపాలెంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో మొత్తం 2,899 మందికి వైద్య సేవలందించారు. 30 మందిని ఉన్నత వైద్యం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రులకు, 12 మందిని కంటి చికిత్స కోసం ప్రాంతీయ కంటి ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు తెలిపారు. గురువారం నగర పరిధిలోని బాలాజీనగర్, ఎంఎస్ఆర్ నగర్, లాసన్స్‌బే కాలనీ, ఇసుకతోట, రైల్వే న్యూకాలనీ, జబ్బరితోట, కంచరపాలెం, సిద్ధేశ్వరం, న్యూ గాజువాక, నరసింహనగర్‌లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు.

వైద్య శిబిరాలకు విశేష స్పందన



ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

సీతమ్మధార: ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 24వ వార్డు రేసపువానిపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక రోగులకు అనేక రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మన్మోహన్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

300 మందికి వైద్య సేవలు

మద్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు మద్రిపాలెం శివనగర్‌లోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. నిపుణులైన వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సూచనలిచ్చారు. 300 మంది స్థానిక రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. పలు రకాల వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

హిందీ లోయర్ పరీక్ష ఫలితాలు విడుదల

తగరపువలస: దక్షిణ భారత హిందీ ప్రచార సభ–చెన్నై ఆధ్వర్యంలో గత నెల 10, 11వ తేదీల్లో నిర్వహించిన హిందీ లోయర్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. భీమిలి నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్ కేంద్రంగా జరిగిన పరీక్షల్లో 36 మందికి గానూ 25 మంది ప్రథమ శ్రేణిలో, 11 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు ఆదర్శ ప్రేమీ మండలి భీమిలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తెలిపారు.

జోరుగా అభివృద్ధి పనులు



యలమంచిలి వారి వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు

సీతంపేట: జీవీఎంసీ 43వ వార్డులోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయి. గత నెలలో యలమంచిలి వారి వీధిలో రూ.46.65 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా శ్రీనివాసనగర్, గోశీలపాలెం, యలమంచిలి వారి వీధి ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల పనులు జరుగతున్నాయి. డ్రెయిన్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కాగా.. ప్రస్తుతం యలమంచిలి వారి వీధిలో సీసీ రోడ్ పనులు కొనసాగుతున్నాయి. కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ పనులను పర్యవేక్షించారు.

నేటి నుంచి వాలీబాల్ టోర్నీ

విశాఖ స్పోర్ట్స్: ఆలిండియా ఆహ్వాన వాలీబాల్ చాంపియన్‌షిప్ డీఆర్‌ఎం కప్ ఈకోర్సా వాల్తేర్ ఆధ్వర్యంలో గురువారం నుంచి ప్రారంభం కానుంది. మెన్‌లో ఎనిమిది జట్లు.. వుమెన్‌లో నాలుగు జట్లు పోటీపడనున్నాయి. నాలుగు రోజుల పాటు రైల్వే స్టేడియం వాలీబాల్ కోర్టులో జరిగే ఈ పోటీ ల్లో కిట్ యూనివర్సిటీ, డిబి క్లబ్, ఈకోర్‌రైల్వే, సాయ్, సెయింట్ జాన్స్ కాలేజ్, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లా జట్లు మెన్‌లో తలపడ నుండగా.. వుమెన్‌లో కిట్ వర్సిటీ, జేపీయర్ యూనివర్సిటీ, చెన్నై కాలేజ్, ఎస్‌బీపీ ట్రస్ట్ జట్లు పోటీపడనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్, ఏడీఆర్‌ఎం మనోజ్‌కుమార్ సాహు టోర్నీ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈకోర్సా వాల్తేర్ క్రీడాధికారి ప్రవీణ్‌భాటి, జాయింట్ క్రీడాధికారి బి.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.